జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

శనివారం | 4-10-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 473 పేజీలు: 4 వెల : రూ.7








## సిక్కోలును వణికించిన..
# వంశధార, నాగావళి

* వాయుగుండం కారణంగా భారీ వర్షం
* ఉప్పొంగిన వంశధార, నాగావళి, బహుదా, మహేంద్రతనయ నదులు
* ముంపులో నదీపరివాహక ప్రాంతాలు * పలు గ్రామాలు జలదిగ్బంధం
* పెద్ద ఎత్తున పంట నష్టం * లోతట్టు ప్రాంతాలను సందర్శించిన కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యేలు, అధికారులు * పంట నష్టం అంచనా వేయండి: మంత్రి అచ్చెన్నాయుడు * ఆదుకుంటాం: సీఎం చంద్రబాబు




**శ్రీకాకుళం/కొత్తూరు/హిరమండలం,అక్టోబరు3(వార్త):** బంగాళఖాతంలో వాయుగుండం కారణంగా కురిసిన భారీ వర్షాలకు సిక్కోలు అతలాకుతలమైంది. ఒడిశాలో కురిసిన భారీ వర్షాలకు వంశధార, నాగావళి, బహుదా, మహేంద్ర తనయ నదులు ఉప్పొంగాయి. నదీపరివాహక ప్రాంతాల ప్రజలను ఒక్కసారిగా వణికిపోయారు. హిరమండలం, కొత్తూరు తదితర మండలాల్లోని నదీపరివాహక ప్రాంతాలకు రాకపోకలు నిలిచిపోయాయి. గొట్టాబ్యారేజి 22 గేట్లను ఎత్తి పెద్ద ఎత్తున నీటిని దిగువకు విడిచిపెడుతున్నారు. శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో 1,04,891క్యూసెక్కుల నీటిని విడిచిపెట్టి మూడో ప్రమాద హెచ్చరికలు జారీ చేశారు. క్రమేపి వరద నీరు తగ్గటంతో రెండో ప్రమాద హెచ్చరికలో నీటిని విడిచిపెడుతున్నారు. రాత్రి తొమ్మిది గంటలకు ఒకటో ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. వంశధార శాంతించడంతో ప్రజలు ఊపిరిపీల్చు కున్నారు. వర్షాల కారణంగా శ్రీకాకుళం జిల్లా మందసలో ముగ్గురు మృతి చెందారు. కొన్ని చోట్ల చెట్లు కూలాయి. రోడ్లు, కాలువలకు గండ్లు పడ్డాయి. పెద్ద ఎత్తున వరి, అరటి, చెరకు పంటలకు నష్టం వాటిల్లింది. లోతట్టు ప్రాంతాలను కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యేలు, అధికార యంత్రాంగం సందర్శించి పరిస్థితిని ఆరా తీశారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు గాను నాగావళి నదికి వరద నీరు భారీగా వచ్చింది. పాతపట్నం, నరసన్నపేట, శ్రీకాకుళం ఎమ్మెల్యేలు మామిడి గోవిందరావు, బగ్గు రమణమూర్తి, గొండు శంకర్‌లు లోతట్టు ప్రాంతాలను సందర్శించారు.

### పంట నష్టం అంచనా వేయండి: మంత్రి అచ్చెన్న

ఒడిశా రాష్ట్రంలోని గోపాల్‌పూర్ సమీపంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ప్రభావంతో ఉత్తరాంధ్ర, కోస్తా జిల్లాల్లో విస్తృతంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శుక్రవారం వ్యవసాయ, హార్టికల్చర్ ఉన్నతాధికారులతో అత్యవసర టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా పంటలు దెబ్బతినే అవకాశం ఉందని, వ్యవసాయ, హార్టికల్చర్ అధికారులు తక్షణమే ఫీల్డ్‌లోకి దిగి పంటల నష్టాన్ని ప్రాథమికంగా అంచనా వేయాలని ఆదేశించారు. వాయుగుండం ప్రభావం తగ్గిన తరువాత ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉందని అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలపై స్పష్టమైన సూచనలు అందించాలంటూ వ్యవసాయ శాఖ అధికారులకు దిశానిర్దేశం చేశారు. కాల్వలు, చెరువులకు గండ్లు పడకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరపాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఏ పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు రెవెన్యూ, విద్యుత్, పోలీస్, ఇరిగేషన్ శాఖలతో సమన్వయంగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

### ఆదుకుంటాం.. ఆందోళన వద్దు: సీఎం

జిల్లాలో నదీ పరీవాహక ఉన్న ప్రాంతాల్లో ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వర్షం నష్టంపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నుండి జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న నాగావళి, వంశధార, బహుదా, మహేంద్రతనయ నదుల నుండి ఎలాంటి ప్రమాదం లేదని చెప్పారు. వంశధార నుండి గొట్టా బ్యారేజికి 1.4 లక్షల క్యూసెక్కులు నీరు వచ్చిందని, నాగావళి నదికి తోటపల్లి బ్యారేజికి 44 వేల క్యూసెక్కుల నీరు వచ్చిందన్నారు. నదీ పరీవాహక ప్రాంతంలో ఉన్న గ్రామ ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించడమైనదని, అక్కడ వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడమైనదని, పారిశుధ్యం కార్యక్రమాలు నిర్వహించినట్లు వివరించారు. కొన్ని ప్రాంతాల్లో వర్షాలకు విద్యుత్ స్తంభాలు నేల కూలగా తక్షణమే వాటిని పునరుద్ధరించినట్లు చెప్పారు. కొన్ని ప్రాంతాల్లో వర్షాలకు చెట్లు కూలగా ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా పడిపోయిన చెట్లను తక్షణమే తొలగించినట్లు వివరించారు. వ్యవసాయ భూములు ప్రస్తుతం 9 వేల ఎకరాలు వరకు ముంపునకు గురైనట్లు చెప్పారు. ఎస్డీఆర్ఎఫ్ టీంలను సిద్ధం చేసి ఉంచామని, కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

## మృత్యువులోనూ వీడని బంధం

* వర్షానికి గోడ కూలి గిరిజన వృద్ధ దంపతులు మృతి
* సవరచిన్నటుబ్బూరులో విషాదం




**మందస, అక్టోబరు 3(వార్త):** వేద మంత్రాల సాక్షిగా ఒక్కటైన ఆ దంపతులు మృత్యువును కూడా పాలుపంచుకున్నారు. కష్ట, సుఖాల్లో ఒకరికొకరు తోడుగా ఉంటున్న ఆ దంపతులకు ఆ కాళరాత్రి తమ బతుకుల్లో చీకటి నింపుతుందని వారు కలలో కూడా అనుకోలేదు. ఆ గిరిజనులకు భారీ వర్షాలు అరుణోదయాన్ని ఇక చూడలేమన్న గిరిజన దంపతులు తాము నివసి స్తున్న ఇల్లే యమపాశమవుతుందని భావించలేదు.ఈ సంఘటన మందస మండలంలోని హంసరాశి పంచాయతీలో గల సవరచిన్నటుబ్బూరు గిరిజన గ్రామంలో జరిగింది. యథావిధిగానే గురువారం రాత్రి సవరటుబ్బూరు గ్రామానికి చెందిన సవర చిన్నబుదియా(65), సవర రూపమ్మ(60) దంపతులు మట్టిగోడలతో నిర్మించిన ఇంటిలో నిద్రించారు. గత రెండు రోజులుగా కురిసిన వర్షాలకు గోడలు బాగా తడిచిపోయాయి. అర్ధరాత్రి సమయంలో గోడ ఒక్కసారిగా ఇంటిలోపలి వైపు కూలిపోయింది. దీంతో వారిద్దరూ మట్టిపెళ్లలు కింద ఇరుక్కుపోయారు. గోడ కూలిన శబ్ధానికి ఇరుగుపొరుగు వారి నిద్ర మేల్కొని చూసేసరికి దంపతులు అచేతనంగా పడి ఉండడంతో మందస 108 అంబులెన్స్కు సమాచారం అందించారు. అంబులెన్స్ సంఘటనా స్థలానికి చేరుకుని, చిన్న బుదియా, రూపమ్మ దంపతులను సిబ్బంది మండలంలోని హరిపురం సీహెచ్‌సీకి తరలించారు. అప్పటికే మృత్యువుతో పోరాడుతున్న చిన్నబుదియా, రూపమ్మలు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. దీంతో సవరచిన్న టుబ్బూరులో విషాదఛాయలు అలముకున్నాయి. మృతులకు ఇద్దరు కుమారులు మోహనరావు, నాగేశ్వరరావు, ఇద్దరు కుమార్తెలు సావిత్రి, ఈశ్వరి ఉన్నారు. జిల్లా, మందస మండల అధికారులు శుక్రవారం సంఘటనా స్థలాన్ని సందర్శించారు. మృతుల కుటుంబాన్ని ఓదార్చారు. కాగా, రాష్ట్ర ప్రభుత్వం మృతులకు నాలుగేసి లక్షల రూపాయలు చొప్పున రూ. 8లక్షల ఎక్స్ గ్రేషియాను ప్రకటించారు.



## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి



**కోటబొమ్మాళి, అక్టోబరు3 (వార్త):** కోటబొమ్మాళి మండలం కన్నెవలస జాతీయ రహదారి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరొకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వివరాల్లోకి వెళితే కన్నెవలస గ్రామానికి చెందిన రావాడ జగన్ (38), మెండ అర్జున్ (35) మోటార్ సైకిల్ పై కోటబొమ్మాళి నుండి వస్తూ కన్నెవలస భారత్ పెట్రోల్ బంక్‌లో పెట్రోల్ కొట్టించుకున్నారు. తిరిగి కన్నెవలస గ్రామానికి వెళ్ళుటకు డివైడర్ దాటుతుండగా ఇచ్ఛాపురం వైపునుండి విశాఖపట్నం వైపు వెళుతున్న బొలెరో వాహనం అతి వేగంగా వచ్చి వీరి మోటార్ సైకిల్‌ను ఢీకొంది. రావాడ జగన్ అక్కడికక్కడే చనిపోగా, మెండ అర్జున్‌ను 108 అంబులెన్స్ ద్వారా టెక్కలి జిల్లా ఆసుపత్రికి, అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం శ్రీకాకుళం తరలించారు. సంఘటన స్థలాన్ని చేరుకున్న స్థానిక ఎస్సై, పోలీస్ సిబ్బంది, హైవే సిబ్బంది చేరుకుని ప్రమాద వివరాలపై ఆరా తీశారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## ప్రజలరా.. భయపడొద్దు..!

**జలుమూరు, అక్టోబరు3(వార్త):** జలుమురు మండలంలోని కొమనాపల్లి నదీ తీర ప్రాంతాలను శ్రీకాకుళం ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే రమణమూర్తి శుక్రవారం పరిశీలించారు. వంశధార నది లో దాదాపు లక్ష్య క్యూసెక్కుల వరద వస్తోందని చెప్పారు. వర్షాలు తగ్గడంతో ప్రజలు భయపడాల్సిన పనిలేదన్నారు. అనంతరం నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తితో వరద ప్రవాహంపై చర్చించారు. ప్రజలకు ఏ ఇబ్బంది కలగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి అని చెప్పారు.



## తుఫాన్‌కు నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



**జలుమూరు, అక్టోబరు3(వార్త):** గత మూడు రోజులుగా అకాల వర్షాలు పడడం ద్వారా జిల్లాలో అనేక ప్రాంతాలలో పంట పొలాలు ముంపుకు గురి అయ్యాయని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొన్న శ్రీనివాస్ అన్నారు. ఈరోజు నరసన్నపేట నియోజకవర్గం జలుమూరు మండలంలో ఉన్న అచ్యుతాపురం, కొమనాపల్లి గ్రామాలలో సిపిఐ బృందం ముంపుకు గురైన పంట పొలాలను పరిశీలన చేశారు. ఈ సందర్భంగా కొన్న శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో అధికంగా వర్షాలు పడడంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయని, పంట పొలాలు ధ్వంసం అయ్యాయని అన్నారు. వంశధార నది ఉగ్రరూపం దాల్చడంతో కొమనాపల్లిలో వందలాది ఎకరాలు ముంపుకు గురి అవడంతో రైతులు కన్నీటి పర్యంతమయ్యారని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జిల్లా వ్యవసాయ శాఖ మంత్రి సంబంధిత అధికారులు పంపించి నష్టపోయిన రైతులకు పంట బీమా,నష్ట పరిహారం చెల్లించి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కర్ణ వీరుడు, లవడు, వసంత్ తదితరులు పాల్గొన్నారు.



## నేలకొరిగిన చేలు..ఆందోళనలో రైతులు

**సారవకోట, అక్టోబరు 3(వార్త):** బంగాళాఖాతంలో తుఫాన్ ప్రభావంతో బుధవారం రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఈదురు గాలులకు చాలా వరిసేలు నేల కొరిగాయి. జలుమూరు సారవకోట సరుబుజ్జిలి ఎల్లన్నపేట మండల పరిధిలో వందలాది ఎకరాలు నేలకొరిగాయి దీనిని చూసి రైతులు ఆందోళన చేస్తున్నారు.

## రైతులను అన్ని విధాలా ఆదుకుంటా : ఎమ్మెల్యే జయకృష్ణ



**వీరఘట్టం, అక్టోబరు3(వార్త):** బీభత్సమైన తుఫాన్‌తో పాటు, ఈదురు గాలులకు పంటలు నష్టపోయిన ప్రతీ రైతు కుటుంబానికి తాను అండగా ఉండి, ఆదుకుంటా నని ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ ఆభయమిచ్చారు. శుక్రవారం మండలంలోని కంబర, నడిమికెల్ల, చిట్టపులివలస, దశమంతపురం గ్రామాల్లో పర్యటించి పంట నష్టాన్ని రైతులను అడిగి తెలుసుకున్నారు .ఈ సందర్భంగా రైతులు ఎమ్మెల్యే వద్ద తమ గోడును వినిపించారు ఎమ్మెల్యే స్పందిస్తూ జరిగిన పంట నష్టానికి నష్టపరిహారం అందేటట్టు చర్యలు తీసుకోవాలని ఉద్యానవన, వ్యవసాయ శాఖ అధికారులను ఆయన ఆదేశించారు . మండలంలోని నాలుగు గ్రామాల్లో 570 ఎకరాల్లో పంట నష్టం సంభవించినట్టు రైతులు తన దృష్టికి తీసుకువచ్చారని ఆయన అన్నారు కంబర గ్రామంలో గురువారం ఏర్పడిన తుఫాన్ గాలుల కారణంగా 380 ఎకరాలలో పడిపోయి న అరటి పంటను ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించారు అలాగే దశమంతుపురం గ్రామంలో 20 ఎకరాలలు, నడిమికెళ్ళ గ్రామం లో 20 ఎకరాలు నష్టపోయిన అరటి పంటను పరిశీలించారు అదేవిధంగా చిట్టిపులివలస గ్రామం లో 80 ఎకరాలలో నష్టపోయిన అరటి పంటతోపాటు , 70 ఎకరాలలో నష్టపోయిన మొక్కజొన్న పంటను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా ఉద్యానవన , వ్యవసాయ శాఖ అధికారులకు పలు సూచనలిస్తూ నష్టపోయిన ప్రతీ రైతును గుర్తించాలని, నష్టపోయిన పంటలను సరిగా లెక్కకట్టి ప్రభుత్వానికి నివేదించాలని, ఇందుకు సంబంధించిన రిపోర్టులను ఉన్నతాధికారులతో పాటు తమ కార్యాలయానికి కూడా పంపాలని ఆయన ఆదేశించారు , జరిగిన పంట నష్టాల వివరాలను ప్రభుత్వ పెద్దలకు విన్నవించి, సత్వరమే నష్టపరిహారం మంజూరు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ పాదిలాపు కృష్ణమూర్తి నాయుడు వీరఘట్టం మండల టిడిపి పార్టీ అధ్యక్షులు ఉదయాన ఉదయభాస్కర్ టిడిపి పట్టణ శాఖ అధ్యక్షులు జామి లక్ష్మీనారాయణ కూటమి నాయకులు బల్ల హరిబాబు గొర్లే గౌరు నాయుడు ,తూముల రమేష్, జంపు శేఖర్ తదితరులు ఉన్నారు.

## ప్రజల్లో జీఎస్టీ పై అవగాహన కల్పించాలి



**జి.సిగడాం, అక్టోబరు3(వార్త):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టీ తగ్గింపుపై సామాన్య ప్రజలకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకున్నట్లు టిడిపి మండల అద్యక్షుడు కుమరాపు రవికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ తెలిపారు. శుక్రువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ జి.రామకృష్ణ ఆద్వర్యంలో పంచాయితీ కార్యదర్శులు, వ్యవసాయశాఖ అదికారులతో జీఎస్టీ పై అవగాహన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆనంతరం మండల కేంద్రంలో ట్రాక్టర్లు తో ర్యాలీ చేపట్టారు.అక్టోబర్ 19 వరకు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం నిర్వహించి ప్రజల్లో జీఎస్టీ తగ్గింపుతో కలిగే లాభాలు, స్వదేశీ ఉత్పత్తుల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని సూచించారు.

## మొక్కలు నాటిన పవర్ గ్రిడ్ అధికారులు



**మందస, అక్టోబరు 3(వార్త):** పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారులు స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా మందస మండలంలోని సొండిపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొక్కలను నాటారు. పలాస మండలంలోని రామకృష్ణాపురం వద్ద గల పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారులు సుమారు పదివేల రూపాయల విలువ చేసే వివిధ మొక్కలను నాటారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుందర సాల్మన్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ వి.వి.ఎన్.శెట్టి, జేఈఈలు కె.రఘుపతిరావు, జి.రాంబాబు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## విక్రమపురం అభివృద్ధిలో అగ్రగామిగా నిలవాలి



**వీరఘట్టం,అక్టోబరు3(వార్త):** విక్రమపురం గ్రామం వీరఘట్టం మండలంలోనే అభివృద్ధిలో అగ్రగామిగా నిలవాలని, ఇందుకు అధికారులు సహకరించాలని గ్రామ సర్పంచ్ మాచర్ల మహేష్ పిలుపునిచ్చారు .శుక్రవారం గ్రామ పంచాయితీ కార్యాలయం ఆవరణలో జరిగిన గ్రామసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముఖ్యంగా గ్రామంలో రహదారి సమస్య అనేది ఉండకూడదని, తాగునీటి సమస్య అనేది అసలు ఉండనే ఉండకూడదని ఆయన అన్నారు. గ్రామానికి సంబంధించిన పలు ముఖ్యమైన సమస్యలను గ్రామసభలో ప్రజలతో చర్చించారు. అదేవిధంగా రాబోయే కాలంలో చేయవలసిన పనులు గురించి ప్రజలను అడిగి తెలుసుకుని వాటిని కార్యరూపం దాల్చే విధంగా రూపకల్పన చేయాలని పంచాయతీ కార్యదర్శి కి సూచించారు. అదేవిధంగా మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంలో గుర్తించవలసిన పనులను కూడా ప్రజలకు వివరించారు .ముఖ్యంగా ఇటీవల కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ ని తగ్గించిన కారణంగా పలు రకాల వస్తువులు రేట్లు తగ్గుముఖం పట్టాయని, వాటిని ప్రజలు ఉపయోగించుకోవాలని ప్రజలకు సర్పంచ్ మహేష్ వివరించారు .రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ పథకాలు పై కార్యదర్శి చక్రధర రావు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాచర్ల వెంకటరమణ, పంచాయతీ సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి క్విజ్ పోటీల్లో శ్రీ జ్ఞానజ్యోతి విద్యార్థుల ప్రతిభ

**నరసన్నపేట, అక్టోబరు 3(వార్త):** దేవి నవరాత్రుల సందర్భంగా పోలాకి మండలం, జోగంపేట గ్రామంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్విజ్ పోటీల్లో నరసన్నపేట శ్రీ జ్ఞాన జ్యోతి పాఠశాల విద్యార్థులు తృతీయ స్థానం పొందినట్లు నిర్వాహకులు తెలియజేశారు. పోటీలలో పాల్గొనేందుకు వివిధ పాఠశాల నుండి సుమారుగా 34 టీములు పాల్గొనడం జరిగిందన్నారు. జిల్లాస్థాయి క్విజ్ పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులను పాఠశాల యాజమాన్య ప్రతినిధులు వి. భాస్కరరావు, బి.రామారావు, టి సత్యనారాయణ, పి.లక్ష్మి అభినందించారు.



## నరసన్నపేటలో గాంధీ జయంతి వేడుకలు



**నరసన్నపేట, అక్టోబరు 3(వార్త):** నరసన్నపేట పట్టణంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం ప్రాంగణంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు అర్పించి ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గాంధీ దేశ సేవలను స్మరించుకుంటూ నరసన్నపేట శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కళింగ కార్పొరేషన్ చైర్మన్ రొనంకి కృష్ణం నాయుడు, రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి జామి వెంకటరావు, మాజీ సర్పంచ్ గొద్దు చిట్టిబాబు, ఉప సర్పంచ్ సాసుపల్లి కృష్ణబాబు, సీనియర్ నాయకులు ఊర్ణ రాజేశ్వరి - వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు కింజరాపు రామారావు, తెలుగు యువత సభ్యులు రావాడ గణపతిరావు మరియు పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## ధనంజయ రెడ్డికి సన్మానం

**ఇచ్ఛాపురం, అక్టోబరు3(వార్త):** జాడుపూడి ఆర్ఎస్‌లో వర్తక సంఘం ఏర్పాటు చేసిన దుర్గా పూజ ఉత్సవాలలో భాగంగా కోలాట గురువు, ప్రముఖ జానపద సంగీత కళాకారులు, ఆల్ ఇండియా కళా రంగం ఎగ్జిక్యూటివ్ మెంబర్ తిప్పన ధనంజయ రెడ్డి తో పాటు కోలాటం కళాకారిణిలకు వర్తక సంఘం పూజ కమిటీ ఘనంగా సన్మానించారు. అనంతరం కోలాట మహిళలు ఆయనకు గురుదక్షిణ ఇచ్చి ఘన సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బుడ్డ మణి ప్రకాశ్ రెడ్డి, మృత్యుంజయ, సంతోష్, లోపింటి కృష్ణ, మీనా రావు, శ్రీను, ధర్మారావు, శ్యాం గుణ, కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.






## ముంపు ప్రాంతాల్లో అధికారుల పర్యటన

**-వరదల్లో కొట్టుకుపోయిన 24 మేకలు**

**ఇచ్ఛాపురం, అక్టోబరు3(వార్త):** ఇటీవలి మూడు రోజులు గా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు బాహుద నది పరివావక ప్రాంతాల లో ముంపునకు గురైన ఇన్నీసుపేట, డొంకూరు, అరకభద్ర, టి.బరంపురం, శాసనం, భిర్లంగి తోటూరు, భిర్లంగి, మశాకపురం గ్రామాల్లో తహసిల్దార్ వెంకట రావు సి ఐ ఎం .చిన్నం నాయుడు, వ్యవసాయ అధికారి అజయ్ లు పర్యటించారు. అక్కడ ప్రజలను అప్రమత్తం చేశారు. అదేవిదంగా అక్కడ ఉన్నటువంటి నది, కాలువ మరియు వాగులలోకి ప్రజలు గాని పశువులును గాని వెళ్లరాదని హెచ్చరించారు.బి. తొటూరు లో ఒడ్డు పై కట్టి వేసి ఉన్న 24 మేకలు నదీ ప్రవాహం ఎక్కువ రావడం తో కొట్టుకు పోయావి.అదేవిదంగా ఇన్నీసుపేట లోని దండు గెడ్డ పొంగి రోడ్డు పైకి నీరు చేరటం వలన అక్కడి రాకపోకలను నీరు ప్రవాహం తగ్గే వరకు నిలిపివేశారు.ఒడిశాలో కురిసిన వర్షాలకు నది లో నీరు చేరింది.6 అడుగులు నీటి మట్టం చేరింది.12వేల క్యూ సెక్క ల నీరు విడుదల చేశారు.

## అభయాంజనేయ స్వామి విగ్రహా ప్రతిష్ట



**ఇచ్ఛాపురం, అక్టోబరు3(వార్త):** మున్సిపాలిటీ పరిధి 22 వ వార్డు వి కే పేట కొత్త వీధిలో అభయాంజనేయ స్వామి విగ్రహం ప్రతిష్ట కార్యక్రమం వైభవంగా జరిగింది. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బెందాలం అశోక్ పూజల్లో పాల్గొన్నారు. కౌన్సిలర్ కాళ్ళ దిలీప్ యాదవ్ ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. కాళ్ళ అర్జున్ కుటుంబ సభ్యులు కొత్త వీధి యూత్ విగ్రహాన్ని నిర్మించారు.ముందుగా జలకళశ యాత్ర జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## చర్చిలో విమలా రెడ్డి ప్రత్యేక బోధనలు



**ఇచ్ఛాపురం, అక్టోబరు3(వార్త):** స్థానిక గొల్ల వీధి ఆంధ్రా బాపిస్ట్ చర్చి లో ప్రత్యేక ప్రార్ధనలు జరిగాయి. ప్రముఖ వక్త ప్రసంగీకులు విమలా రెడ్డి ప్రత్యేక బోధనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఫాస్టర్ జాన్ విల్సన్, ప్రెసిడెంట్ ప్రత్తి విజయ్ కుమార్, బిషప్ కొత్తపల్లి అబ్రాహామ్,ఏలీయా, బిమ్మో,ప్రకాశ్, సుందర్,ఫ్రానిస్ మేఘనాద్, డిల్లేసు,మల్లేశ్, రవి ప్రత్తి అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## సేవా తత్పరత ప్రతీ ఒక్కరిలో ఉండాలి

**పలాస, అక్టోబరు3(వార్త):** మానవతావాదం, సేవ చేసే గుణం ప్రతీ ఒక్క మనసులో ఉండాలని, అప్పుడే ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చని చిన్న గురుదాసు పురం ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పాలిన కృష్ణారావు, కార్యదర్శి జినగ తాతారావులు పేర్కొన్నారు. మండలంలోని చిన్న గురుదాసు పురం ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ మొదటి వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం కోసంగిపురం జంక్షన్ వద్ద గల అనాథ, వృద్ధాశ్రమం లోని అనాధలు, వృద్ధులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ నేల పై పుట్టిన ప్రతి మనిషి ఈ సమాజంలో ఒక మంచి కర్తవ్యాన్ని నిర్వర్తించాలని అప్పుడే ఆ జన్మకు అర్థం ఉంటుందన్నారు. అసోసియేషన్ చేపట్టే సేవా కార్యక్రమాలు నేటి తరానికి పూర్తిగా నిలుస్తాయని ఆకాంక్షించారు. ఆ లక్ష్యంతోనే అసోసియేషన్ పనిచేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కోశాధికారి, శాలిన రమేష్, సోషల్ మీడియా పిఆర్ఓ, కొండే తేజేశ్వరరావు, ఉపాధ్యక్షులు జినగా ధర్మారావు, పి విజయ్, వల్లభరావు, జనార్ధన్, మురళి, జోగారావు, శరత్, జినగ పాపయ్య, పురుషోత్తం, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.



# ముంపు ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే

**- వరద ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పర్యటించిన పలాస ఎమ్మెల్యే, అధికారులు**

**- ద్విచక్ర వాహనంపై సుడిగాలి పర్యటన**

**పలాస, అక్టోబరు3(వార్త):** వరద ముంపు ప్రాంతాలను అధికారులను వెంటబెట్టుకుని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష క్షేత్రస్థాయిలో శుక్రవారం ప్రకటించారు. ముంపుకు గురైనవజ్రపుకొత్తూరు మండలం లో గుల్లలపాడు, నగరంపల్లి, శివరాం పురం, బెండి , సీతాపురం, బోడ్డపాడు గ్రామాల్లో నీటమునిగిని పంట పోలాలను ఎమ్మెల్యే పరిశీలించారు. బెండి సీతాపురం బోడ్డపాడు,కొండూరు గ్రామాల్లో నీటి మునిగిన పంట పోలాలు ఎమ్మెల్యే, అధికారులను వెంటబెట్టుకుని టిడిపి నాయకులతో క్షేత్రస్థాయిలో పర్యటించారు. పంట పొలాల పరిశీలిస్తూ బాధితుల నుంచి వివరాలు సేకరించారు. నష్టపోయిన రైతులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ హయాంలో రైతుల సంక్షేమే ప్రభుత్వ ద్యేయంగా పనిచేస్తుందని చెప్పారు. నష్టపోయి రైతుల నుంచి వివరాలు సేకరిస్తూ నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. చేతికి అందిన పంట నష్టపోవడం దురదృష్టకరమని, మీకు ఎటువంటి సహాయం కావాలన్నా నేనున్నానని హామీ ఇచ్చారు. అంతరం వజ్రపుకొత్తూరు మండలం గల్లీ రహదారి పూర్తిగా కోట్టుకు పోవడం తో స్కూటీ లో వెళ్ళి గ్రామానికి చేరికొని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నా ఎమ్మెల్యే. త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈమెతో పాటు ఎమ్మార్వో, ఎంపీడీవో, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# అన్న సమారాధన..ఆధ్యాత్మిక వారధి...!



**-ఆధ్యాత్మిక భావనతో న్న ప్రసాదాన్ని సేకరించిన భక్తులు**

**-వైభవంగా శివాజీ నగర్ షిరిడి సాయి బాబా పుణ్య తిథి మహోత్సవాలు**

**పలాస, అక్టోబరు3(వార్త):** షిరిడి సాయిబాబా 107వ పుణ్య తిథి మహోత్సవాలు పలాసలోని శివాజీ నగర్ లో వెలిసిన షిరిడి సాయి బాబా మందిరంలో ధర్మకర్త , ప్రముఖ ఆధ్యాత్మికవేత్త దువ్వాడ శ్రీధర్ (బాబా) నేతృత్వంలో వైభవంగా నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా బాబా వారికి క్షీరము, చెరుకు రసంతో విశేషంగా అభిషేకం నిర్వహించారు. లోక కళ్యాణార్థం ఆలయ ప్రధాన పూజారి సుసరాపు వాయునందన శర్మ వేద పండితుల మంత్రోచ్ఛారణాల నడుమ సాయినాథ, మృత్యుంజయ హెూమం నిర్వహించారు. వేకువ జాము నుంచి కుండ పోత వర్షం కురుస్తున్న గాని మధ్యాహ్నం భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి షిరిడి సాయినాధుని దర్శించుకుని, అన్నదాన సమారాధనలో పాల్గొని ఆధ్యాత్మిక వారధిగా నిలిచారు. ఈ సందర్భంగా షిరిడి సంస్థాన్ వ్యవస్థాపక అధ్యక్షుడు దువ్వాడ శ్రీధర్ (బాబా) మాట్లాడుతూ తాము ప్రతి ఏటా సాయినాధుని పుణ్య తిథి మహోత్సవాలను వైభంగా నిర్వహిస్తున్నామన్నారు. తులత ఆలయ మర్యాదలతో అతిధులకు స్వాగతం పలికారు. మధ్యాహ్నం అన్నం ప్రసాద వితరణ జరిగిన తర్వాత, సాయంత్రం లలిత సహస్రనామ పారాయణం, లక్ష్మీ సహస్రనామ పారాయణం జరిగింది. భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా అన్నాభిషేకానికి వచ్చి అన్న ప్రసాదం సేకరించిన భక్తులందరికీ దువ్వాడ శ్రీధర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దువ్వాడ అన్నాజీ రావు, ఆర్. శంకర్, ఆర్టీసీ శ్రీనివాస్, కృష్ణ డాక్టర్, సుబ్బిరెడ్డి, సాయి వర్ధన్, కొర్ల దుర్యోధన, మార్పు శ్యామ్, తిరునగరి శ్రీనివాస్, తారకేశ్వరరావు, ధర్మాపు గణపతి, కళ్యాణం శంకర్, బరాటం సత్యం, బరాటం వెంకటరమణ, సనపల జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

## నీట మునిగిన వరి చేలు, రొయ్యల చెరువులు, ఆర్అండ్ఆర్ కాలనీ

**సంతబొమ్మాళి, అక్టోబరు 3(వార్త):** తుఫాన్ ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలతో పాటు వరద నీరు పోటీ ఎత్తడంతో వరి చేలు నీట మునిగాయి. మండలంలోని సంతబొమ్మాలి, బోరుభద్ర, నౌపడ, కొల్లిపాడు, హనుమంతు నాయుడుపేట, వడ్డీతాంద్ర, దండు గోపాలపురం తదితర పంచాయతీలోని వేల ఎకరాల్లో వరి చేలు నీట మునిగాయి. వరి చేలు నీట మునగడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షపు నీరు వెళ్లే దారుల్లో అడ్డంగా రొయ్యల చెరువులు నిర్మాణం చేయడంతో ముంపు ఇంకా తొలగిపోలేదు. రెయ్యపేట సమీపంలో రోడ్డుపై నుండి నీరు ప్రవహించడంతో వాహన చోదకులు, ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నౌపడ, జగన్నాధపురం ,సెలకపేట లోని కొన్ని ఇళ్లల్లోకి వర్షం నీరు చొరబడింది. పోర్టు బాధిత మూలపేట గ్రామంలోని శివాలయం, రోడ్లు వర్షపు నీటిలో నిండి ఉన్నాయి. పోర్టు నిర్వాసితులకు కేటాయించిన ఆర్ అండ్ ఆర్ కాలనీ జలమయం కావడంతో చెరువులను తలపిస్తున్నాయి. వర్షపు నీరు చేరడంతో నిర్వాసితులైన విష్ణుచక్రం గ్రామస్తులు ఇబ్బందులను ఎదుర్కొన్నారు. మరోవైపు వర్షము ఆగిన ముంపు పెరగడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నౌపడలోని ముంపు పొలాలను వ్యవసాయ శాఖ ఏడి జగన్నాధ రావు, తాసిల్దార్ హేమ సుందర్ రావు శుక్రవారం పరిశీలించి రైతులతో మాట్లాడారు.





జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## 5న హరిపురంలో భావ ఆయుర్వేద వైద్య శిబిరం

**మందస, అక్టోబరు 3(వార్త):** గాయత్రి ఛారిటబుల్ ట్రస్టు, లయన్స్ కోస్టల్ (హరి పురం) ఆధ్వర్యంలో ఈ నెల 5న హరిపురంలో గల కన్యకాపరమేశ్వరి కల్యాణ మండపం(బజారువీధి)లో ఈ నెల భావ ఆయుర్వేద(కేరళ) ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు గాయత్రి ఛారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ కొర్ల కన్నారావు తెలిపారు. ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు జరిగే ఈ శిబిరంలో పంచకర్మ ప్రత్యేక చికిత్సలు జాను వస్తి, కటివస్తి శిరోధార, నశ్యం, ఆటిజం – ఎడిహెచ్ఐ ఆటిజం, రోగ నిర్ధారణ, ప్రత్యేకంగా రూపొందించిన ఆయుర్వేద చికిత్సలు ముఖ్యంగా పిల్లలు మాటలలో ఆలస్యం తదితర సమస్యలను వైద్యులు పరీక్షిస్తారన్నారు. అదేవిధంగా దీర్ఘకాలిక వ్యాధులకు ఆయుర్వేదం చికిత్సలు, మెడనొప్పి, నడుము నొప్పులు, కీళ్లనొప్పులు, థైరాయిడ్, షుగర్ సమస్యలు, ఆస్తమా, ఆలర్జీ, సైనసైటిస్, మైగ్రేన్, కిడ్నీలో రాళ్ళు, క్యాన్సర్ వ్యాధి, ఊబకాయం, ఫైల్స్, ఫిషర్, ఫిస్టులా, దీర్ఘకాలిక పుండ్లు, నాడీ సంబంధిత వ్యాధులు, వెరికోస్ వెయిన్స్, మానసిక సమస్యలు, అన్నిరకముల స్త్రీ వ్యాధులు, మద్యం, డ్రగ్స్ మాన్పించడం, జలగతో వైద్యం, వెరికోజ్ వెయిన్స్ సమస్యకు ప్రత్యేకమైన జలౌకావచరణ చికిత్స అందుబాటులో కలదని చెప్పారు. రోగనిరోధక శక్తి కోసం కార్తీక పౌర్ణమి రోజున ప్రత్యేక ఔషధం ఇస్తామన్నారు.

# భారీ వర్షాలతో ప్రజలకు నానా ఒక్కట్లు

**-పలుచోట్ల చెరువులకు గండ్లు**

**-ఇళ్లలోకి చేరిన వర్షం నీరు- నేలకొరిగిన కూరగాయల పంటలు**





**కోటబొమ్మాళి, అక్టోబరు 3(వార్త):** బంగాళఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా బుధ, గురువారం కురిసిన భారీ వర్షాలకు మండలంలోని ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారు. కోటబొమ్మాళి– సంతబొమ్మాళి మండలాల ఆర్అండ్ బి రహదారి మధ్య ఉన్న మంగళగెడ్డ బుధవారం రాత్రి నుంచి పొంగి ప్రవహించటంతో కోటబొమ్మాళి, సంతబొమ్మాళితో పాటు 30 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వరద ఉధృతి ఉన్నంత వరకు పోలీసులు కావలి ఉండి వాహనదారులకు అప్రమత్తం చేశారు. అలాగే కొటబొమ్మాళి ఎరకాశి చెరువుకు భారీగా వర్షం నీరు రావడంతో చెరుకు గండి పడింది. దీంతో పంచాయతీ రోడ్డులో ఉన్న దుఖనాల్లో వర్షపునీరు వెళ్ళి ఓ నెట్ సెంటర్ లో ఉన్న కంప్యూటర్లు, పక్కన ఉన్న టైలరింగ్ షాపులో బట్టలు, మిషన్లు నీటమునిగాయి. కోటబొమ్మాళి పరిధిలోని తాటి బంధ చెరువుకు గండి పడడంతో స ఎమారు రెండు ఎకరాలవరకు వరిసాగు పూర్తిగా ఆ పరవాహానికి కొట్టుకుపోయింది. అలాగే మండలం పాకివలస గ్రామంలో సర్వీస్ రోడ్డుకు అనుకొని ఉన్న డ్రైనేజీ వ సికి పోవడంతో వర్షంనీరు, పక్కన ఉన్న చెరువు నిండిపోవడంతో ఆ నీరు గ్రామంలోకి వచ్చి ఇళ్లలోకి చేరడంతో గ్రామస్థులు చెరువు గండి కొట్టారు. అలాగే హరిశ్చం ద్రపురం, కోటబొమ్మాళి, దుర్గంపేట, కొత్తపల్లి, కురుడు, పాకివలస తదితర గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల అవరణం నీటితో నిండిపోవడంతో పాఠశాలకు వచ్చే విద్యార స్థలు నానా ఇబ్బందులు పడ్డారు. మండలంలో ఊడికలపాడు, వరహాలమ్మపేట, శ్రీపురం, సౌదాం, పాకివలస, కురుడు, పొన్నానపేట తదితర గ్రామాల్లో సుమారు 100 ఎకరాల్లో చిక్కుడు, వంగ, కాకర, దొండ, బెండ, బీర, కూరగాయల పంటలు నెలకొరిగి పూర్తిగా బురదమయ్యాయని రైతులు వాపోతున్నారు. ఎప్పుడు వరదులు వచ్చిన వరి పంట పోతేనే ప్రభుత్వం ఆదుకుంటుంది కానీ ఎక్కువ ధరకు విత్తనలు కొని సాగు చేస్తున్న కూరగాయల రైతులకు నష్టం వస్తే ఆదుకోవడం లేదని రైతులు వాపోత ఎన్నారు. దీనిపై ధర్యాప్తు జరిపి కూరగాయల రైతులకు ఆదుకోవాలని కోరుతున్నారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్



**హిరమండలం/ ఎల్ ఎన్ పేట, అక్టోబరు 3(వార్త):** గత రెండు రోజులుగా వాయుగుండం కారణంగా ఒడిస్సా లో కురుస్తున్న వర్షాల వలన వంశధార నదిలోకి ఉధృతంగా నీరు ప్రవహించడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు ఈ సందర్భంగా హిరమండలం, ఎల్ ఎన్ పేట మండలాల్లో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వంశధార నదీతీర ప్రాంతాలైన, హిరమండలం, దుర్బలాపురం, కొండ రాగోలు, ఎల్ ఎన్ పేట మండలం దబ్బపాడు,వాడవలస మిరియాపల్లి గ్రామాల లో పర్యటించి ప్రజలతో మాట్లాడి నది తీర ప్రాంతాల ప్రజలు ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులకు సమాచారాన్ని తెలియజేయాలన్నారు. అలాగే నది తీరా గ్రామాల ప్రజలు ఇచ్చిన సమాచారాన్ని సంబంధిత అధికారులు స్పందించి అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇప్పటికే కొత్తూరు, హిరమండలం మండలాల్లో పలు గ్రామాల్లో వరదనీరు చేరి పంట పొలాలు మునిగాయి దీంతో సంబంధిత అధికారులు నీట మునిగిన పంట పొలాలని పర్యవేక్షించి జిల్లా అధికారులకు నివేదిస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ తో పాటు ఎల్ ఎన్ పేట తహసిల్దార్ ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ముంపు ప్రాంతాలను పరిశీలించిన ఎస్పీ



**జలుమూరు, అక్టోబరు 3(వార్త):** జిల్లాలో వర్షాల ప్రభావంతో వంశధార నది ఉధృతంగా ప్రవహిస్తోన్న నేపథ్యంలో, నదీ పరివాహక ప్రాంత ప్రజల భద్రతకు ఎటువంటి లోటు లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వరరెడ్డి అధికారులకు సూచించారు. శుక్రవారం జలుమూరు మండలంలోని కొమనపల్లి, సరుబుజ్జిలి మండలం తెలికి పెంట గ్రామం సహా వంశధార నది తీర ప్రాంత గ్రామాల్లో వరద ప్రభావిత ప్రాంతాలను జిల్లా ఎస్పీ స్వయంగా పరిశీలించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, ప్రభుత్వ ఉన్నతాధికారులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గ్రామాలలో వరద నీటి ఉధృతి, దాని ప్రభావం, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు గురించి ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. అవసరమైన సహాయక చర్యలను తక్షణమే చేపట్టాలని, ఏకకాలంలో ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణకు పోలీసులు, రెవెన్యూ, సంబంధిత శాఖలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అదేవిధంగా, అవసరమైతే సహాయక శిబిరాలు, ఆహార పంపిణీ, వైద్య సహాయం అందించే విధంగా తగిన ఏర్పాట్లు చేయాలని, ముఖ్యంగా వృద్ధులు, చిన్న పిల్లలు, గర్భిణీలు సురక్షిత ప్రదేశాల్లో ఉండేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా ఎస్పీ సూచించా రు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందకుండా పోలీసు శాఖ ఎల్లప్పుడూ ప్రజలతో ఉంటుందని, ఎవరైనా అత్యవసర పరిస్థితుల్లో సహాయం కోరితే వెంటనే స్పందించేలా కంట్రోల్ రూమ్, పోలీసు స్టేషన్లకు దిశానిర్దేశం చేసినట్లు ఆయన స్పష్టం చేశారు. ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ నదీ తీరాలకు, చెరువులు, వాగులు, వంతెనల కు వద్దకు వెళ్లరాదని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.



## మర్రిపాడులో ఫ్యామిలీ ఫిజీషియన్

**సంతబొమ్మాళి, అక్టోబరు 3(వార్త):** మర్రిపాడు గ్రామంలో నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో శుక్రవారం ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ (ఎఫ్‌పిసి) నిర్వహించారు. 20 మందకి పరీక్షలు చేశారు. గర్భిణీలు బాలింతలు పిల్లలను దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులైన బిపి షుగర్ థైరాయిడ్ జ్వరాలు వంటి వాటికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రైమరీ హెల్త్ సెంటర్ ల వైద్యులు సమ్మెలో ఉండి ఓపి సేవలు నిలిపివేసినప్పటికీ కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా ఆస్పత్రుల వైద్యులు ప్రైమరీ హెల్త్ సెంటర్లలో వైద్య సేవలు అందించడంతో ప్రస్తుతానికి వైద్య సేవలు సజావుగా సాగుతున్నాయని చెప్పాలి. అయితే సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోతే దశలవారీగా అత్యవసర సేవలను కూడా ఆపివేస్తామన్న హెచ్చరికలు కూడా ఉన్నాయి. ఈ కార్యక్రమంలో ఎంఎల్ హెచ్ పి సాయి దేవి, ఎ ఎన్ఎం కుమారి , ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పోటీ చేయను : ధర్మాన కృష్ణదాస్

**జలుమూరు, అక్టోబరు 3(వార్త):** ఇకపై నరసన్నపేట నియోజకవర్గ వైసీపీ బాధ్యతలు అన్నీ కృష్ణచైతన్యనే చూస్తారని మాజీ మంత్రి ధర్మాన కృష్ణదాస్ ప్రకటించారు. నడగాం క్లస్టర్ సమావేశంలో ఆయన మాట్లాడారు. 'నా రాజకీయ జీవితంలో చాలా పదవులు అనుభవించా. నాకు 70 ఏళ్లు దాటాయి. నేను ఇక జగన్తో ఉంటా. నరసన్నపేటను కృష్ణచైతన్య చూసుకుంటాడు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కృష్ణచైతన్య పోటీ చేస్తాడు. అందరూ సహకరించాలి' అని ఆయన కోరారు.

## కీర్తి పురంలో పింఛన్లు పంపిణీ



**ఇచ్ఛాపురం, అక్టోబరు3(వార్త):** కీర్తిపురం గ్రామం లో స్పౌజ్ పెన్షన్ దట్టి పారమ్మకి మంజూరు అయ్యింది. పింఛను ను పంపిణీ చేశారు. కార్యక్రమం లో మండల తెలుగుదేశం ప్రెసిడెంట్ లోపింటి పద్మనాభం ,పి ఏ సి ఎస్ డైరెక్టర్ గిన్ని బాలరాజు, లెంక మురళికృష్ణా, వలపల నరహరి, సచివాలయం సిబ్బంది కూటమి నాయకులు పాల్గొన్నారు.

## కమాండెంట్ బాలకృష్ణకు ఘన స్వాగతం



**మందస, అక్టోబరు 3(వార్త):** ఉద్యోగ విరమణ చేసిన సదరన్ కమాండెంట్ కర్రి బాలకృష్ణ, హేమావతి దంపతులకు ఘన స్వాగతం లభించింది. నారాయణపురం పంచాయతీ ఉద్యోగులు ఆయనకు ప్రశంసాపత్రం కూడా అందజేశారు. శేష జీవితం నిత్య వసంతమై కొనసాగాలని ఆకాక్షించారు. 2009లో ఆర్మీలో చేరిన బాలకృష్ణ జబల్పూర్ లో శిక్షణ పొందారు. వివిధ కేడర్లలలో ఉద్యోగ ఉన్నతి పొంది, రిటైర్మెంట్ పొందారు. సన్మాన కార్యక్రమంలో సర్పంచ్ బత్తిని తేజేశ్వరరావు, ఎంపీటీసీ ప్రతినిధి గొరకల కేశవరావు, డి.దుర్యోధన, డి.గణేశ్, ఎం.వల్లభరావు, జి.బాలకృష్ణ, జి.ఈశ్వరరావు, ఎస్.మురళీ, జి.సింహచలం, డి.రమేష్, జి.పోలయ్య, ఎం.జీవన్ రావు, జి.జానకిరావు, పంచాయతీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## అమ్మవారికి నృత్య నీరాజనం

**ఇచ్ఛాపురం, అక్టోబరు3(వార్త):** గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారికి సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా వెంకటేశ్వర మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ చిన్నారులు చేసిన కూచిపూడి అమ్మవారి జానపద గీతాలు ఒరియా సంబల్పూరి నాట్యాలు భక్తులను మంత్రముగ్ధులను చేశాయి .ఈ కార్యక్రమంలో 30 మంది చిన్నారులు నాట్య గురువు శృతి పట్నాయక్ అకాడమీ వ్యవస్థాపకులు చిన్నా గురు స్వామి దంపతులు ఆధ్వర్యంలో జరిగింది . చిన్నారులు నాట్యంలో గణనాయక ముకుందా ముకుందా అమ్మ భవాని మా ఊరి దేవుడు చల్లని మన తల్లి స్వేచ్ఛావతమ్మ దండాలు దండాలు అమ్మోరు ధనేశ్వరి పార్వతమ్మ రఘుకుల తిలకా రారా శివుడే దేవుడని నేనంటే పుడితే పుట్టాలి హిందువుగ. ఝుల్లి ఝుల్లి అసుచి జైపూల్లో పాటలకు లయబద్ధంగా నాట్యాన్ని అందించారు ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఆలయ కమిటీ కళాకారులకు సత్కరించారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546